



# సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
మెదక్ సంగారెడ్డి సిద్దిపేట
ఆదివారం 27 జులై 2025

# భారీ వర్షాలు వరదల పట్ల అధికారులు అప్రమత్తంగా ఉండాలి

◆ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలి. ◆ రాయిలాపూర్ చెరువును సందర్శన. ◆ శివంపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించి వ్యాధుల కాలనీని దృష్టిలో పెట్టుకుని వైద్యాధికారులకు పలు సూచనలు. ◆ భారీ వర్షాలు కారణంగా పురాతన ఇండ్లలో నివసించే ప్రజలను పునరావాస ప్రాంతాలకు తరలించాలి. ◆ జిల్లాలో ఎటువంటి విపత్కర పరిస్థితి ఎదురైనా ధీటుగా ఎదుర్కొనడానికి సహాయక చర్యలు ముమ్మరం చేయాలి ◆ జిల్లాలో ఆస్తి నష్టం ప్రాణ నష్టం పంట నష్టం నివేదికలను తయారు చేయాలి. ◆ మండల ప్రత్యేక అధికారులు ఎరువులు పురుగు మందుల దుకాణాలను అధికారులు తప్పనిసరిగా పరిశీలించాలి

:ఉమ్మడి జిల్లా ప్రత్యేక అధికారి డాక్టర్ ఏ .శరత్



మిగతా 4లో

## ప్రమాద అంచున ఉన్న పుల్కల్, పోచారం గ్రామ చెరువు కట్టలను సందర్శించిన జిల్లా ఎస్పీ

- ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల దృష్ట్యా జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి
- పొంగిపొర్లుతున్న వాగులు వంకలను దాటడానికి ప్రయత్నించకూడదు





మిగతా 5లో

# ఎండు గంజాయి, గోవా మద్యం స్వాధీనం





మునిపల్లి సూర్య మేజర్ న్యూస్ : బీదర్ నుంచి ఎండు గంజాయి హైదరాబాద్‌కు తరలిస్తున్నట్లు నమ్మదగిన సమాచారం మేరకు టాస్క్ ఫోర్స్ మెదక్ డిప్యూటీ కమిషనర్ హరిక్రిష్ణ ఆదేశాల మేరకు శనివారం నాడు మునిపల్లి మండలం కంకోల్ టోల్ ప్లాజా వద్ద జిల్లా టాస్క్ ఫోర్స్ అధికారులు వాహనాల తనిఖీ చేపట్టారు. ఈ క్రమంలో ఓ ఆటోపై అనుమానం రావడంతో ఆపి తనిఖీచేయగా అందులో ఎండుగంజాయి ఉన్నట్లు గుర్తించారు. మోహినాబాద్, లంగర్ హౌస్ కు చెందిన కంచె రాకేష్, నాంపల్లి శుభం, ధర్మరాజు సాయి కుమార్, పోరంపల్లి శ్రీకాంత్ అక్రమంగా ఎండు గంజాయి ఆటోలో బీదర్ నుండి సరఫరా చేస్తున్న వ్యక్తి అదుపు లోకి తీసుకున్నట్లు తెలిపారు. వారి వద్ద నుండి 501 గ్రాముల ఎండు గంజాయి, ఆటో , 04 మొబైల్ ఫోన్స్ ను స్వాధీనం చేసుకోగా గోవా నుండి వచ్చే వాహనాలను తనిఖీ చేస్తుండంగా వివిధ బ్రాండ్ లకి సంబంధించిన 3.30 లిటర్స్ సుంకం చెల్లించని మద్యాన్ని స్వాధీనం చేసుకొని సంగారెడ్డి ఎక్సైజ్ స్టేషన్ తరలించారు. ఈ దాడుల్లో టీం సీఐ శంకర్,చంద్ర శేఖర్ , ఎస్సైలు హనుమంతు, అనుదీప్,అనిల్ సిబ్బంది ఉన్నారు.

# చేత్తబుట్టలో శిశువు మృతదేహం లభ్యం

జహీరాబాద్ మేజర్ న్యూస్ : సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ ఏరియా ఆసుపత్రి ఆవరణలో మగ శిశువు మృతదేహం లభించడం కలకలం రేపింది. గుర్తు తెలియని వ్యక్తులు ఆసుపత్రి క్యాంటీన్ పరిసరాల్లోని ఓ చెత్త బుట్టలో శిశువు మృతదేహాన్ని పరవేశారు. శిశువు వద్దనుకొని పడే శారా..? లేక చనిపోతే వదిలి వెళ్లారా..? అన్న కోణంలో పోలీసులు దర్యాప్తు చెపట్టారు. ఆ శిశువు కాలుకున్న ఆసుపత్రి బ్యాడ్జితో వివరాలు సేకరించేందుకు ప్రయత్నిస్తున్నారు. అదే విధంగా ఆసుపత్రి ఆవరణతో పాటు చుట్టు పక్కల ప్రాంతాల్లోని సీసీ పుటేజీలను పోలీసులు పరిశీలిస్తున్నారు.



# భారీ వర్షాల పట్ల అప్రమత్తంగా ఉండాలి: ఏ. శరత్, ఉమ్మడి మెదక్ జిల్లా ప్రత్యేక అధికారి

**- జిల్లాలో వాగులు వంకలవల్లే ప్రమాదాలు జరిగే అవకాశం ఎక్కువ - భారీ వర్షాల కారణంగా చెరువుల కుంటలు నిండి కట్టలు తెగే అవకాశం ఉన్న ప్రాంతాలలో ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలి - ప్రభుత్వ ప్రాధాన్య కార్యక్రమాలు విజయవంతంగా అమలు చేయాలి- జిల్లా అధికారులతో ప్రత్యేక అధికారి సమీక్ష**

సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి..... భారీ వర్షాలు పట్ల అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలని ఉమ్మడి మెదక్ జిల్లా ప్రత్యేక అధికారి ఏ .శరత్ అన్నారు. శనివారం సంగారెడ్డి కలెక్టరేట్లో జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య తోకలిసి జిల్లా అధికారులతో వివిధ అంశాలపై సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు గతంలో జిల్లా అంతట ఒకే విధమైన వర్షపాతం నమోదయ్యేదని, కానీ వాతావరణ సమతుల్యత కారణంగా ప్రస్తుతం ఒకే చోట భారీ వర్షాలు పడుతూ ,మరోచోట కనీస వర్ష పాతం కూడా నమోదు కావడం లేదని భారీ వర్షాల కారణంగా తక్కువ సమయంలోనే వాగులు వంకలకు భారీ వరద వచ్చే అవకాశం ఉందన్నారు. అలాంటి సమయాలలో అవసరమైన జాగ్రత్త చర్యలు చేపట్టడానికి అధికారులు ఎల్లవేళలా అప్రమత్తంగా ఉండాలన్నారు. జిల్లాస్థాయిలో కంట్రోల్ రూమ్ , కమాండ్ కంట్రోల్ రూమ్ ల తో అధికారులు ఎప్పటికప్పుడు సంప్రదింపులు జరుపుతూ అవసరమైన ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలన్నారు . మున్సిపాలిటీ పరిధిలో భారీ వర్షాల ప్రభావంతో పలు ప్రాంతాల్లో మడ్ హౌస్‌లు (చెక్క మరియు గోడ మట్టితో నిర్మించిన నివాసాలు) ప్రమాదకర స్థితికి చేరుకుంటాయి ,అలాంటి వాటిని దృష్టిలో పెట్టుకొని మున్సిపాలిటీ అధికారులు సత్వర చర్యలు చేపట్టాలని తెలిపారు భారీ వర్షాల కారణంగా జిల్లాలో చెరువులు కుంటలు నిండి ఎక్కడైనా తూముల వద్ద కట్టల వద్ద ప్రమాదాలు జరిగే అవకాశం ఉంటే అధికారులు ముందుగానే గుర్తించి అవసరమైన ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలని కట్ట బలహీనంగా ఉన్న ప్రాంతాలలో ఇసుక బస్తాలతో ఫిల్ చేసి ప్రమాదాలు జరగకుండా చర్యలు చేపట్టాలన్నారు. జిల్లాలో నారింజవాగు, మొగుడంపల్లి వాగు, సంగారెడ్డి ఐఐటి సమీపంలోని నక్క వాగు ,నారాయణఖేడ్ ప్రాంతంలో నల్లవాగు ప్రాంతాలలో,సంగారెడ్డి పట్టణంలోని మహబూబ్నగర్ చెరువు పై భాగంలోని వరద కాలువలు ఇండ్లలోకి చేరే ప్రాంతాలను పరిశీలించి అవసరమైన ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారుగత అనుభవాలను దృష్టిలో ఉంచుకొనిఅధికారులు అవసరమైన అన్ని రకాల ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలన్నారు లో లైన్ గ్రామాల వద్ద ప్రమాద హెచ్చరికలు తెలిసేలా లెవెల్కు తగ్గట్టు అలారం మ్రోగేలా ఏర్పాటు చేయాలని సూచించారు . నారాయణఖేడ్ ప్రాంత గిరిజన గ్రామాలలో ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు . ప్రమాదానికి లోనయ్యే ట్యాంకులు 100% ముందుగానే గుర్తించాలని పేర్కొన్నారు . గ్రామాల్లో హెల్త్ క్యాంపులు ఏర్పాటు చేసే చేయాలని , శానిటేషన్ మెటీరియల్ సిద్ధం చేసుకోవాలని ,సరిపడా మెడిసిన్ ముందుగా సిద్ధం చేసుకోవాలని ఏఎన్ఎం ఆశ వర్కర్లను ఏర్పాటుచేసుకోవాలని వైద్యశాఖ అధికారులను ఆదేశించారు . సీజనల్ వ్యాధుల పట్ల ఏఎన్ఎం ఆశ వర్కర్లతో గ్రామాలలో అవగాహన కల్పించాలి. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సంక్షేమ పథకాల అమలను వేగవంతం కోసం ప్రభుత్వం సీనియర్ అధికారులను ప్రత్యేక అధికారులను నియమించిందని ఆయన తెలిపారు. గతంలో ఈ జిల్లాలో పనిచేసిన అనుభవం తనకు పని చేస్తుందన్నారు. ప్రభుత్వ ప్రాధాన్యతలకు అనుగుణంగా అధికారులు తమ లక్ష్యాలను చేరుకునేలా లక్ష్యసాధనలో ఎలాంటి పొరపాట్లు జరగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. రేషన్ కార్డుల పంపిణీ, మూడు నెలల బియ్యం



పంపిణీ వివరాలను సమీక్షించారు , వసతి గృహాల్లో మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయాలి ప్రత్యేక అధికారులు క్రమం తప్పకుండా తనిఖీలు నిర్వహించాలి. వసతి గృహాల వంట మనుషులకు అవగాహన శిక్షణ ఇవ్వాలని సూచించారు. యూరియా ఫెర్టిలైజర్ షాపులు అంగన్వాడి కేంద్రాలు వసతి గృహాలు పాఠశాలలను ప్రత్యేక అధికారులు క్రమం తప్పకుండా తనిఖీలు నిర్వహించాలి. నాణ్యత గల బియ్యం వసతి గృహాలకు అందేలా చర్యలు తీసుకోవాలని సివిల్ సప్లై అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లాలో ఎరువుల కొరత రాకుండా అవసరమైన అన్ని జాగ్రత్త చర్యలు తీసుకున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు రెవెన్యూ ,పోలీస్, వ్యవసాయ శాఖ అధికారులతో కలిసి టీంలను ఏర్పాటు చేసి జిల్లాలోని ఎరువుల దుకాణాలలో పరిశ్రమలలో తనిఖీలు చేస్తూ యూరియా పక్కదారి పట్టకుండా అవసరమైన అన్ని జాగ్రత్త చర్యలు తీసుకున్నట్లు కలెక్టర్ ప్రావిణ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ మాధురి , బీసీ సంక్షేమ అధికారి జగదీష్, జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి అఖిలేష్ రెడ్డి , జిల్లా వ్యవసాయ అధికారి శివప్రసాద్, పౌర సరఫరాల శాఖ జిల్లా మేనేజర్ అంబదాస్ రాజేశ్వర్, డీఈవో వెంకటేశ్వర్లు, జిల్లా వైద్యాధికారిని నాగ నిర్మల, గిరిజన సంక్షేమ అధికారిని నీలిమ, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# శ్రీవీరభద్రేశ్వర ఆలయం హుండీ లెక్కింపు



రాయికోడ్ , సూర్య మేజర్ న్యూస్ మండల కేంద్రమైన రాయికోడ్ లో కొలువుదీరిన శ్రీభద్రకాళి సమేత వీరభద్రేశ్వర ఆలయంలో శుక్రవారం హుండీ లెక్కింపు నిర్వహించారు, ఆలయ చైర్మన్ కులకర్ణి ప్రభాకర్ రావు(సతీష్),కార్యనిర్వహణాధికారి శివారుద్రప్ప ఆధ్వర్యంలో గ్రామపెద్దలు, పోలీసుల సమక్షంలో శుక్రవారం సిబ్బంది, పిల్లలు,పెద్దలు,మహిళలు హుండీ ఆదాయంను లెక్కిస్తే మొత్తం 6,78,347/-(ఆరు లక్షల డెబ్బై ఎనిమిది వేల మూడు వందల నలభై ఏడు రూపాయలు ఆదాయం రావడం జరిగింది, లెక్కింపులో ఎటువంటి పొరపాట్లు జరగకుండా ఎస్సై చైత్యన్య కిరణ్,చైర్మన్, ఈఓ, పెద్దలు క్షుణ్ణంగా పరిశీలించారు.

ఈ యొక్క కార్యక్రమంలో ఆలయ చైర్మన్ కులకర్ణి ప్రభాకర్ రావు(సతీష్),కార్యనిర్వహణాధికారి శివారుద్రప్ప, ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ శ్రీధర్ రెడ్డి, ఆలయ మాజీ ఛైర్మన్ నాట్కరి మణయ్య,ఆలయ వైస్ చైర్మన్ గువ్వ భీమన్న,ధర్మకర్తలి మండలి పెద్దబగిలి బసంత్ రావ్, ఉప్పరి విఠల్,బోయిని నర్సయ్య,జొన్నడా దత్తు రెడ్డి, ఎక్స్ అఫిషియో మెంబర్ టేకురి వీరయ్య స్వామి,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వినయ్,గ్రామ పెద్దలు ఈశ్వరయ్య స్వామి,గువ్వ నారాయణ,గండ్ల శివకుమార్,ఎస్సై చైత్యన్య కిరణ్,పోలీస్ సిబ్బంది, ఆలయ సిబ్బంది,అర్చకులు తదితరులు పాల్గొన్నారు.

# ఫోటో అండ్ వీడియో గ్రాఫర్ ల అవగాహన సదస్సును జయప్రదం చేసినందుకు కృతజ్ఞతలు

# - సంగారెడ్డి జిల్లా సంఘం అధ్యక్షులు సుప్పాల శ్రీనివాస్



సదాశివపేట సూర్య మేజర్ న్యూస్ : ఈనెల 24న ఉమ్మడి మెదక్ జిల్లా లఫోటో వీడియో గ్రాఫర్స్ ల అవగాహన సదస్సు మెదక్ లో నిర్వహించిన కార్యక్రమానికి ఉమ్మడి మెదక్ జిల్లాల సంగారెడ్డి, సిద్దిపేట, మెదక్ పట్టణ మరియు మండల ఫోటో వీడియో సంఘాల పిఎస్టీలు హాజరై కార్యక్రమాన్ని జయప్రదం చేసినందుకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతాభివందనాల ను సంగారెడ్డి జిల్లా సంఘ అధ్యక్షులు సుప్పాల శ్రీనివాస్, జిల్లా గౌరవ అధ్యక్షులు బిట్ల రాజు, శనివారం నాడు సదాశివపేట పట్టణంలోని తుల్జా భవాని స్టూడియోలో విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేసి కార్యక్రమాన్ని జయప్రదం చేసిన ఉమ్మడి జిల్లాల సంఘం పిఎస్టిలకు. మండల పిఎస్టిలకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉమ్మడి మెదక్ జిల్లాలోని వీడియో గ్రాఫర్ల సంఘం కార్యవర్గాలు ఆగస్టు 19 నిర్వహించే ఫోటోగ్రఫీ డే సందర్భంగా రాష్ట్ర సంఘం ఆదేశాల మేరకు ప్రతి జిల్లాలో, మండలాలలో తమ వంతు విధిగా ఫోటోగ్రఫీ జెండా ఆవిష్కరించాలని, త్వరలోనే ఫోటోగ్రఫీ జండాలను పంపియడం జరుగుతుందన్నారు. అదేవిధంగా ఇప్పటివరకు కుటుంబాభరోసా చెయ్యని వారికి మరో అవకాశం కల్పించి 19వ తేదీన కుటుంబ భరోసా సభ్యత్వం చేసుకోవాలన్నారు. పది రూపాయలు లేదా వంద రూపాయల సభ్యత్వం కల్పించడం జరుగుతుందని మరియు జిల్లా సభ్యత్వం కోసం100 మాత్రమే అనంతరం తమ వంతు విధిగా 3 వేల రూపాయల శాశ్వత సభ్యత్వ రుసుము ఆగస్టు 19 వరకు అవకాశం కల్పించడం జరిగిందని ఇట్టి అవకాశాన్ని వీడియో గ్రాఫర్లు సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ సంఘం అధ్యక్షులు నాగుల విజయకుమార్, జిల్లా ఉపాధ్యక్షులు కరుణాకర్, సభ్యులు మల్లేశం పాల్గొన్నారు.

# పంచాయతీ అధికారుల మౌనం..

**- అక్రమ గేటెడ్ కమ్యూనిటీ వెంచర్లు**

**- చుట్టుపక్కల రైతులకు తీవ్ర ఇబ్బందులు**

**- కలెక్టర్ తక్షణమే చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి**



కొండాపూర్ మేజర్ న్యూస్ : కొండాపూర్ మండలంలో మునిదేవుని పల్లి శివారులో ఉన్న సర్వే నంబర్లు 144, 196, 16, 92ల్లో రఘునాథ్ డెవలపర్స్ పేరిట నిర్మాణాలు వేగంగా జరుగుతున్నాయి. గేటెడ్ కమ్యూనిటీకి అనుమతులు లేకుండానే భారీ స్థాయిలో ప్రహరీ గోడలు నిర్మిస్తున్నారు. రైతుల పొలాలకు అడ్డంగా మారుతున్న ఈ నిర్మాణాలపై అధికారులు అనేక విన్నపాలున్నా పట్టించుకోకపోవడంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తమవుతోంది.

9 జనవరి, 11 జూలై తేదీల్లో పత్రికల కథనాల అనంతరం రెండు సార్లు నోటీసులు ఇచ్చిన అధికారులు తరువాత మౌనం వహించారు. డీటీసీపీ అనుమతి లేకుండానే నిర్మించిన ప్రహరీపై ఇప్పటివరకు చట్టపరమైన చర్యలు తీసుకోకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. అధికారులు ఒక్కసారి వార్తలు వచ్చినప్పుడు హడావుడిగా స్పందించి, వెంటనే మళ్లీ సైలెంట్ కావడం నిత్యకృత్యంగా మారిపోయింది. కొండాపూర్ మండలంలో గేటెడ్ కమ్యూనిటీకి ఒక వెంచర్ కి కూడా అనుమతి లేని పరిస్థితిలో ప్రభుత్వ ఆదాయానికి గండికొడుతూ, రైతుల హక్కులను కాలరాస్తున్న అక్రమ డెవలపర్లపై కలెక్టర్ తక్షణం దృష్టి సారించి కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు, రైతులు కోరుతున్నారు.

# చికిత్స పొందుతూ ఒకరు మృతి

జిన్నారం మేజర్ న్యూస్:గడ్డపోతారం మున్సిపల్ పరిధిలోని అలీ నగర్ వద్ద ఈ నెల 18వ తేదీన జరిగిన ప్రమాదంలో ద్విచక్ర వాహనంపై ప్రయాణిస్తున్న అంకన్న గారి శివ రాముడు (39) ఎలక్ట్రికల్ స్తంభానికి ఢీ కొట్టిన ఘటనలో తీవ్రంగా గాయపడ్డాడు. వెనకాల కూర్చున్న నాగేశ్వరరావు అనే మరో వ్యక్తి గాయపడ్డాడు. స్థానికులు గమనించి వెంటనే ఈఎస్ఐ ఆసుపత్రికి తరలించారు. ఈ మేరకు శివరాముడు చికిత్స పొందుతూ శనివారం మృతి చెందాడు. నాగేశ్వరరావు గాయాలతో చికిత్స పొందుతున్నాడు. మృతుడు కుమారుడు ఆగ్నేశ్వర్ ఫిర్యాదు మేరకు బొల్లారం సిఐ ఎం. రవీందర్ రెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# విద్యా ఉద్యోగ అవకాశాలపై అవగాహన



పెద్ద శంకరంపేట మేజర్ న్యూస్ : జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు ఆదేశాల మేరకు శనివారం కస్తూర్బా కళాశాలలో మెదక్ జిల్లా పోలీసులు కళాజాత ప్రదర్శన నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా విద్యార్థులకు విద్య ఉద్యోగ అవకాశాలతో పాటు డ్రగ్స్ సైబర్ నేరాలు రోడ్డు ప్రమాదాలపై అవగాహన కల్పించారు అదేవిధంగా బాలికలపై జరిగే నేరాలపై కూడా వారికి వివరించారు ఈ కార్యక్రమంలో ఎస్సై ప్రవీణ్ రెడ్డి పోలీస్ సిబ్బంది సురేందర్ ప్రభాకర్ ఇసాక్ కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

# నిరుపేద కుటుంబాలకు ఎన్నో ఏళ్ల నుండి

## ఎదురుచూస్తున్నకొత్త రేషన్ కార్డుల జారీ

### - దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న రేషన్ కార్డు కలిగిన అత్యంత నిరుపేదకు సన్న బియ్యం పంపిణీ : మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ,ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి





తూప్రాన్ మేజర్ న్యూస్ : యూరియా కృత్రిమ కొరత సృష్టిస్తే కఠిన చర్యలు తప్పవు రైతుల అవసరాలకు సరిపడా జిల్లాలో అందుబాటులో యూరియా ఎరువులు నిరుపేద కుటుంబాలకు ఎన్నో ఏళ్ల నుండి ఎదురుచూస్తున్న కొత్త రేషన్ కార్డుల జారీ ప్రక్రియ ఇప్పుడు నెరవేరిందని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పేర్కొన్నారు. శనివారం తూప్రాన్ లో విస్తృతంగా పర్యటించిన జిల్లా కలెక్టర్ ఎంపీడీవో కార్యాలయంలో రేషన్ కార్డుల పంపిణీలో పాల్గొన్న కలెక్టర్ అనంతరం తెలంగాణ రైతు ఆగ్రోస్ సేవా కేంద్రమును తనిఖీ చేసిన కలెక్టర్ తూప్రాన్ ఎంపీడీవో కార్యాలయంలో ఆహార భద్రత కార్డుల పంపిణీ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ తూప్రాన్ ఆర్డీవో జై చంద్రారెడ్డి, తాసిల్దార్ చంద్రశేఖర్ రెడ్డి , ఏ డి ఏ సంధ్యారాణి, సీఐ రంగ కృష్ణ, ఎస్సై శివానందం, ఆర్ ఐ ప్రేమ్ కుమార్ , ఏ ఈ ఓ సంతోష్ కుమార్ సంబంధిత రెవిన్యూ అధికారులు తో కలిసి కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.... జిల్లావ్యాప్తంగా 45 వేల కుటుంబాలు కొత్త రేషన్ కార్డులు మరియు కొత్త కుటుంబ సభ్యుల చేరిక ద్వారా లబ్ది జరుగుతుందన్నారు ప్రభుత్వం ముందు చూపుతో వర్షాకాలం ని దృష్టిలో పెట్టుకుని మూడు నెలల రేషన్ ఒకేసారి అందించడం జరిగిందన్నారు. ప్రభుత్వం అందించిన సన్న



బియ్యాన్ని రేషన్ కార్డు లబ్దిదారులందరూ సంతోషంగా ఉపయోగించుకుంటున్నారని పేర్కొన్నారు. ప్రజా పాలన గ్రామ సభలో సపరేటుగా రేషన్ కార్డు కొరకు దరఖాస్తు చేసుకున్న వారందరికీ కూడా అర్హత మేరకు అందించడం జరుగుతుందని అన్నారు, మీ సేవలో చేసుకున్న దరఖాస్తులను కూడా పరిగణలోకి తీసుకున్నామన్నారు క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా ఎంక్వైరీ నిర్వహించి అర్హత ఉన్నవారికి ఆహార భద్రత కార్డులు జారీ చేయడం జరిగిందన్నారు. కొత్త రేషన్ కార్డులలో పేర్లు చేర్చే ప్రక్రియ జరిగిందన్నారు. రేషన్ కార్డుల జారీ ప్రక్రియ నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందన్నారు. అనంతరం కలెక్టర్ మున్సిపాలిటీలోని తెలంగాణ ఆగ్రోస్ రైతు సేవా కేంద్రమును ఆయన పరిశీలించారు.జిల్లాలో ప్రస్తుత వానాకాలం సీజన్ పంటల సాగు కోసం రైతుల అవసరాలకు సరిపడా యూరియా ఎరువుల నిల్వలు అందుబాటులో ఉన్నాయని, కలెక్టర్ స్పష్టం చేశారు. రికార్డులలో పేర్కొన్న విధంగా ఎరువుల నిల్వలు అందుబాటులో ఉన్నాయా లేవా అని పరిశీలించారు. ఎరువుల కొనుగోలు కోసం వచ్చిన రైతులను కలెక్టర్ పలుకరించి, సరిపడా ఎరువులు అందుతున్నాయా అని ఆరా తీశారు. జిల్లావ్యాప్తంగా యూరియా సరిపడా అందుబాటులో ఉంచామని ఎక్కడా కొరత లేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు మన జిల్లా వ్యాప్తంగా ఎరువుల పురుగు మందుల దుకాణాలను రెవెన్యూ, పోలీస్ వ్యవసాయ శాఖ సమన్వయంతో జాయింట్ యాక్షన్ టీమ్స్ ఏర్పాటు చేసి నిరంతర తనిఖీలు నిర్వహిస్తున్నామని వివరించారు. ఫిజికల్ స్టాక్ ,ఈపాస్ మిషన్ ద్వారా తనిఖీ ప్రైవేట్ , ఫ్యాక్స్ డీలర్స్ యూరియా బ్లాక్ మార్కెట్స్ కు తరలిపోకుండా ఎంక్వైరీ చేయడం జరిగిందన్నారు. ఎంక్వైరీలో జిల్లాలో ఎక్కడా కూడా ఇటువంటి సంఘటనలు జరగలేదనినిర్ధారణ అయిందని కలెక్టర్ చెప్పారు. జిల్లాలో ఇంకనూ జూలై నెలలో రైతులకు ఎంత మేరకు అవసరం ఉంటుందో అంతకుమించి యూరియా నిల్వ ఉందన్నారు.ఆగస్టు మాసానికి సంబంధించి ముందుగా ప్రతిపాదన పంపించగా ప్రభుత్వం సానుకూలంగా స్పందించి ముందుగానే యూరియా మంజూరు చేయడం జరుగుతుందన్నారు. అన్ని ప్రాంతాలలో రైతులకు ఎరువులు అందేలా ప్రణాళికాబద్ధంగా వ్యవహరిస్తున్నామని, ఎట్టి పరిస్థితుల్లో ఎరువుల కొరత తలెత్తకుండా పర్యవేక్షణ చేస్తున్నామని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో జెడ్పి సీఈవో ఎల్లయ్య, నాచగిరి దేవాలయ కమిటీ చైర్మన్ రవీంద్ర గుప్తా, ఫర్టిలైజర్ రాష్ట్ర అధ్యక్షుడు వెంకట రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ మామిండ్ల జ్యోతి కృష్ణ, వైస్ చైర్మన్ నంద్యాల శ్రీనివాస్, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు బాబుల్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు శ్రీకాంత్ రెడ్డి, మాజీ వార్డ్ నెంబర్ దుర్గం నగేష్, ఆహారభద్రత కార్డును అందజేశారు.

# మానసిక శ్రేయస్సు అనే అంశంపై విద్యార్థులకు అవగాహన




మునిపల్లి సూర్య మేజర్ న్యూస్ : మానసిక శ్రేయస్సు అనే అంశంపై చెలిమి కార్యక్రమాన్ని శనివారం నాడు మండల కేంద్రమైన మునిపల్లి ఆదర్శ పాఠశాలలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గీతం యూనివర్సిటీ కి చెందిన సైకాలజీ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ లక్ష్మీ ప్రియాంక హాజరై విద్యార్థులకు పలు సూచనలు, సలహాలు చేశారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ డాక్టర్ లక్ష్మీ ప్రియాంక మాట్లాడుతూ ఒత్తిడి లేకుండా విద్యార్థులు చదివినప్పుడే మంచి ఫలితాలు సాధిస్తారని తెలిపారు. అలాగే విద్యార్థులు ఒత్తిడి లేకుండా ఆత్మవిశ్వాసంతో ఆనందంగా మానసికంగా స్థిరంగా ఉన్నప్పుడే విద్యలో ఉన్నత ఫలితాలు సాధిస్తారని విద్యార్థులకు సూచించారు. అదేవిధంగా ఒత్తిడి నియంత్రణకు యోగ తప్పనిసరిగా చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మోడల్ స్కూల్, కాలేజ్ ప్రిన్సిపల్ కి మల్లిక, ఉపాధ్యాయులు అనిత, రజనీ తదితరులు పాల్గొన్నారు.


# బోనాల పండుగకు సి జి ఆర్ కు ఆహ్వానం..



గుమ్మడిదల మేజర్ న్యూస్ : గుమ్మడిదల మండల పరిధిలోని దోమడుగు, అన్నారం, అనంతారం, గ్రామాలలో ఏర్పాటు చేస్తున్న, బోనాల పండుగ ఉత్సవాలకు, సి జి ఆర్ ట్రస్ట్ చైర్మన్ కు ఆహ్వానం పలికారు గ్రామస్తులు, చిమ్ముల గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ... ఆదివారం నిర్వహించే బోనాల ఉత్సవ కార్యక్రమానికి గ్రామస్తులంతా, కలిసి ఆహ్వానం చేయడంతో, వారి పిలుపు మేరకు ఆదివారం గ్రామాలలో నిర్వహించే బోనాల పండుగ కార్యక్రమంలో పాల్గొంటానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామాల ప్రజలు, యువత పాల్గొన్నారు.

# భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా

## అందోల్ మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్



రాయికోడ్ , సూర్య మేజర్ న్యూస్ అందోల్ నియోజకవర్గం కేంద్రంతో పాటు వివిధ మండలలాలో మరియు గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో మండల ప్రజలు గ్రామ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని. అందోల్ మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ సూచించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో చెరువును వాగులు, వంకల దగ్గర పిల్లలు కాని పెద్దలు గాని వెళ్లొద్దని అలాగే గ్రామాలలో విద్యుత్ స్తంభాలకు దూరంగా ఉండాలని రోడ్డు వెంబడి ఉన్న కల్వర్టు దగ్గర నీరు ప్రవహించేటప్పుడు బండ్లతో దాటే ప్రయత్నం చేయరాదని ఆయన ప్రజలకు సూచించారు.


# మాజీ బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి కుమారున్ని ఆశీర్వదించిన

## అందోల్ మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్




రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్ మండలంలోని జంమ్గి గ్రామ శ్రీనివాస్ రెడ్డి మరియు బిఆర్ఎస్ పార్టీ మండల మాజీ అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి కుమారుని విహాన్ రెడ్డి మొదటి జన్మదిన వేడుకలు సంగారెడ్డి జే ఆర్ ఆర్ గార్డెన్ లో శనివారం నాడు ఘనంగా నిర్వహించారు ఈయొక్క ముఖ్య శుభకార్యానికి హాజరై చిన్నారుని ఆశీర్వదించారు ఈయొక్క కార్యక్రమంలో పాల్గొన్ని అందోల్ మాజీ ఎమ్మెల్యే చంటిక్రాంతికిరణ్, జిల్లా పరిషత్ చైర్మన్ మంజు శ్రీ జైపాల్ రెడ్డి, గ్రంథాలయ చైర్మన్ అంజయ్య, గ్రామ పెద్దలు, రాజకీయ నాయకులు,యువకులు, బంధు మిత్రులు పాల్గొని చిన్నారుని ఆశీర్వదించారు.

# విరిసిన బ్రహ్మ కమలం



పెద్దశంకరంపేట మేజర్ న్యూస్ : మండలంలోని ఉత్తులూరు గ్రామానికి చెందిన అవుసుల వెంకటేశం నివాసంలో శుక్రవారం బ్రహ్మకమలం పుష్పం విరబూసింది. ఐదేళ్ల తర్వాత తమ నివాసంలో ఈ కమలం విరబూయటం విశేషమని వారు పేర్కొన్నారు. ఈ కమలాన్ని స్థాని కులు ఆశ్చర్యంగా తిలకించారు.

# భూ సమస్యలు వేగంగా పరిష్కరించాలి: జిల్లా కలెక్టర్ హైమావతి




సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్: జిల్లాలో భూభారతి రెవెన్యూ సదస్సుల ద్వారా ఆయా గ్రామాల్లో స్వీకరించిన అప్లికేషన్ లను యుద్ధ ప్రాతిపాకన డిస్పోజల్ చేయాలని రెవెన్యూ అధికారులను జిల్లా కలెక్టర్ హైమావతి ఆదేశించారు.శనివారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోని కాన్ఫరెన్స్ హాల్లో ఆర్డీవోలు, తాసిల్దారులు భూభారతి స్పెషల్ అధికారులతో జిల్లా అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్ తో కలిసి సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.... ఏళ్ల తరబడి పెండింగ్ లో ఉన్న భూ సమస్యలకు పరిష్కారం కొరకు శాశ్వత పరిష్కారం చేయడం కోసం రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూ భారతి చట్టం తీసుకొచ్చిందని తెలిపారు. భూ హక్కుల పరిరక్షణ కోసం ప్రభుత్వం ప్రవేశ పెట్టిన భూ భారతి చట్టం అమలులో భాగంగా జిల్లాలో విజయవంతంగా రెవెన్యూ సదస్సులు నిర్వహించామని, ప్రజల నుంచి భూ సమస్యల పై వచ్చిన దరఖాస్తులను భూ భారతి చట్టం నిబంధనల ప్రకారం క్షుణ్ణంగా పరిశీలించి వేగంగా పరిష్కరించాలని అధికారులకు తెలిపారు.ఈ సమావేశంలో ఆర్డీఓలు సదానందం, చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

# సంగారెడ్డి జిల్లా కలెక్టరేట్‌లో శనివారం ,ఉమ్మడి మెదక్ జిల్లా ప్రత్యేక అధికారి శరత్ ఐఏఎస్ జిల్లా కలెక్టర్ పి . ప్రావీణ్య వివిధ శాఖల అధికారులతో సమీక్ష

సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి.... జిల్లా లో భారీ వర్షాలు కారణంగా ముందుగా తీసుకోవలసిన జాగ్రత్తలపైనా చర్యలు వ్యవసాయం, వర్షాకాలం సన్నద్ధత, ఎరువుల లభ్యత, వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధుల నివారణ పై ఆరోగ్య శాఖ పర్యవేక్షణ చర్యలు ,నూతన రేషన్ కార్డుల ధ్రువీకరణ, రేషన్ కార్డుల పంపిణీ, మూడు నెలల బియ్యం పంపిణీ వివరాలు , పాఠశాలలు,





బాలికల వసతి గృహాల పరిశీలనకు సంబంధించిన వివరాలు, పాఠశాలలు – వసతి గృహాల మధ్యాహ్న భోజన నాణ్యత, మౌలిక సదుపాయాలపై తదితర అంశాలపై ఉమ్మడి మెదక్ జిల్లా ప్రత్యేక అధికారి శరత్ ఐఏఎస్ విస్తృతంగా సమీక్షించారు.

# విద్యార్థులకు నాణ్యమైన గుణాత్మక విద్యను అందించాలి

## : ఎంఈఓ లు స్కూల్ కాంప్లెక్స్ హెచ్‌ఎంలు చొరవ చూపాలి





మనోహరాబాద్ మేజర్ న్యూస్ : విద్యా పర్యవేక్షణను బలోపేతం చేయడానికి ,నాణ్యమైన గుణాత్మక విద్య అందించడానికి సంబంధిత ఎంఈఓ లకు, స్కూల్ కాంప్లెక్స్ హెచ్ఎం లు చొరవ తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ సూచించారు.మనోహరాబాద్ మండలం జడ్పీహెచ్ఎస్ స్కూల్ ను కలెక్టర్ శనివారం పరిశీలించారు. రిజిస్టర్లను పరిశీలిస్తూ పాఠశాల నిర్వహణ తీరును ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు ఎఫ్ ఎల్ ఎన్ శిక్షణ కార్యక్రమాన్ని కలెక్టర్ పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూప్రాథమిక ఉన్నత స్థాయిలో విద్యా ప్రమాణాలు మెరుగుపై పటిష్ట చర్యలు తీసుకుంటున్నామని వృత్తి నైపుణ్యాన్ని పెంపొందించుకొని ఉత్తమ విద్యాబోధన ద్వారా ప్రతిభావంతులైన విద్యార్థులను తయారు చేయడంలో ఉ



పాధ్యాయులు కీలకంగా ఉంటుందన్నారు.ప్రాథమిక, ఉన్నత స్థాయిలో ఉపాధ్యాయులందరూ తరగతి గదిలో అనుసరించవలసిన నూతన బోధనా పద్ధతులను మెరుగుపరుచుకోవడానికి సూచనలు సలహాలు అందించాలన్నారు. పని సర్దుబాటు విషయంలో ప్రభుత్వ నిబంధనల ఆధారంగా చర్యలు తీసుకుంటామన్నారు.ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్స్ తదితరులు పాల్గొన్నారు.

# విషయంలో రైతులు, ప్రజలు జాగ్రత్తగా ఉండాలి

## : మెదక్ విద్యుత్తు శాఖ ఎస్ఈ నారాయణ నాయక్

మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి...ప్రస్తుతం జిల్లా వ్యాప్తంగా వర్షాలు కురవడం, ఈదురుగాలులు వీస్తున్నందున కరెంట్ విషయంలో రైతులు, ఇతర విద్యుత్తు వినియోగదారులు అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని మెదక్ విద్యుత్తు శాఖ సూపరింటెండెంట్ ఇంజనీర్ (ఎస్ఈ) నారాయణ నాయక్ తెలిపారు. జిల్లాలోని ఆయా పట్టణాలు, గ్రామాల్లోని ఇళ్ళల్లో, పొలాల వద్ద కరెంట్ పరికరాలను తడిచేతితో తాకరాదన్నారు. అలాగే కరెంట్ పోల్స్‌ను కూడా ఎవరూ ముట్టుకోవద్దని... ఎక్కడైనా కరెంట్ తీగలు తెగిపడితే వెంటనే ఆ ప్రాంతంలోని ఆఫీస్, లైన్‌మన్, ఏఈలకు సమాచారం అందించాలన్నారు. ఈ విషయంలో ప్రజలు ఎలక్ట్రిసిటీ అధికారులు, సిబ్బందికి సహకరించాలని కోరారు.

# డైట్ ప్లాన్ పై దిశా నిర్దేశం

## : స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గరిమ అగర్వాల్





సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : సంక్షేమ శాఖల వసతి గృహాల్లోని విద్యార్థులకు డైట్ ప్రకారం చపాతీ, పూరి, భోజనం సక్రమంగా అందించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గరిమ అగ్రవాల్ అన్నారు. శనివారం రోజున ఐడిఓసి సమావేశ మందిరంలో బిసి, ఎస్సీ సంక్షేమ శాఖల అధికారులు మరియు వార్డెన్లతో డైట్ ప్లాన్ పై దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వసతి గ్రహాల్లోని ఇంటర్మీడియట్ విద్యార్థుల వరకు ప్రభుత్వం నిర్ధారించిన విధంగా చపాతీ, పూరి, భోజనాన్ని అందించాలని. ఎక్కడ కూడా విద్యార్థులను వంట పనులకు వాడకూడని , వాతావరణ పరిస్థితుల్లో మార్పులు వస్తున్నందున వసతి గృహాల్లో అవసరమైన మెడిసిన్ అందుబాటులో ఉంచుకోవాలని ఆదేశించారు. రైస్ బ్యాగ్ లను నేలపై కాకుండా స్టాండ్ ఏర్పాటు చేసి స్టోరేజీ చేయాలని సూచించారు. రైస్ బాగా లేకపోతే సంబంధిత తహసీల్దార్ లకు తెలిపి వెంటనే మార్చాలని. స్టోర్ రూమ్ లను పరిశుభ్రంగా ఉంచాలని అన్నారు. ఎగ్జాస్ట్ ఫ్యాన్ ఏర్పాటు చేయాలన్నారు. ప్రతిరోజూ మెనూ ప్రకారం స్టాక్ రిజిస్టర్లను వార్డెన్లు నిర్వహించాలని ఆదేశించారు. పాడైపోయిన బియ్యం, కూరగాయలతో భోజనం తయారు చేయకూడదని తెలిపారు. విద్యార్థులు భోజనానికి ముందు హాండ్వాష్ కొరకు ఏర్పాట్లు చేయాలని అన్నారు .వంట తయారు చేసేప్పుడు, వడ్డించే వారు కచ్చితంగా హ్యాండ్ గ్లౌజ్, మాస్క్ లను ధరించాలని సూచించారు. ప్రతి రోజు వాష్ రూమ్ లను శుభ్రం చేయాలని ఆదేశించారు. సంబంధిత శాఖల అధికారులు హాస్టల్ లలో తరచు తనిఖీలు నిర్వహించాలని. వసతి గృహాల నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే ఎంతటి వారైనా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. హాస్టళ్లలో మైనర్ రిపేర్లు ఉన్నట్లయితే వెంటనే చేయించాలని, మేజర్ రిపేర్ల వివరాల నివేదికను అందించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంక్షేమ శాఖల అధికారులు నాగ రాజమ్మ, కవిత, వార్డెన్లు పాల్గొన్నారు.

# గంజాయి కేసులో పట్టుబడిన నిందితుల రిమాండ్



మునిపల్లి సూర్య మేజర్ న్యూస్: గంజాయి కేసులో శుక్రవారం నాడు పట్టుబడిన ఇద్దరు నిందితులను శనివారం నాడు రిమాండ్ కు తరలించినట్టు మునిపల్లె ఎస్సై రాజేష్ నాయక్ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై రాజేష్ నాయక్ మాట్లాడుతూ ప్రభుత్వ నిషేధించిన గంజాయి విక్రయించిన సేవించిన కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. సమావేశంలో ఏఎస్ఐ బక్కన్న, పోలీస్ సిబ్బంది హనీఫ్, పాండు, డ్రైవర్ సునీల్ తదితరులు పాల్గొన్నారు.

# భారీ వర్షాలు వరదల పట్ల అధికారులు అప్రమత్తంగా ఉండాలి

మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి...నర్సాపూర్ ఆర్డీవో కార్యాలయంలో ఉమ్మడి జిల్లా ప్రత్యేక అధికారి శరత్ మెదక్ జిల్లా వర్షాలు వరదలు, రైతులకు ఎరువులు పురుగు మందులు సంబంధిత విషయాలపై అధికారులతో అధికారులతో సమావేశం, నర్సాపూర్ రాయిలాపూర్ చెరువు,శివంపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలన,భారీ వర్షాలు వరదలు పట్ల ఎటువంటి ఆస్తి నష్టం ప్రాణ నష్టం కలగకుండా ప్రజలను అప్రమత్తం చేస్తూ పటిష్ట కార్యాచరణ ద్వారా చర్యలు తీసుకోవాలని ప్రత్యేక అధికారి శరత్ అధికారులు ఆదేశించారు. నర్సాపూర్ ఆర్డీవో కార్యాలయంలో అదనపు కలెక్టర్ నగేష్, నర్సాపూర్ ఆర్డీవో మహిపాల్ రెడ్డి, సంబంధిత వివిధ శాఖల జిల్లా అధికారులతో వర్షాలు వరదలు, రైతులకు ఎరువులు పురుగుమందులు అందుబాటులో ఉంచడం సంబంధిత విషయాలపై సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా ప్రత్యేక అధికారి శరత్ మాట్లాడుతూ వాతావరణ ప్రతికూల ప్రభావంతో అధిక శాతం వర్షాలు కురుస్తున్నాయని జిల్లాలో లోతట్టు ప్రాంతాలలో వర్షపు నీరు చేరి కాజు వేలు బ్రిడ్జెస్ , పొంగి ప్రవహిస్తాయని ప్రజలను ఎవరు కూడా అటువైపు వెళ్ళకుండా చర్యలు తీసుకోవాలన్నారు. అదేవిధంగా జిల్లాలో పురాతన ఇండ్లు, పడిపోయే ప్రమాదం ఉందని, అటువంటి ఇండ్లలో నివసించే ప్రజలను ముందే గుర్తించి వారిని ఖాళీ చేయించి పునరావాస కేంద్రాల ద్వారా చర్యలు చేపట్టాలన్నారు. ముంపు ప్రాంత ఇండ్లను గుర్తించాలన్నారు. పరిసరాల పరిశుభ్రత పై అవగాహన కల్పించాలన్నారు. అత్యవసర సమయంలో హెల్త్ క్యాంపులు నిర్వహించాలని ఆస్తి నష్టం ప్రాణ నష్టం పంట నష్టం ఏమైనా జరిగితే ప్రభుత్వానికి నివేదిక తయారు చేయాలని, జిల్లాలో యూరియా సమృద్ధిగా ఉందని ఎలాంటి కొరత లేదన్నారు.జిల్లాలో యూరియా పక్కదారి పట్టకుండా పటిష్ట చర్యలు చేపట్టాలని. రైతు ఒకేసారి ఎక్కువ మొత్తంలో యూరియా కొని పెట్టుకోకుండా అవసరాన్ని బట్టి తీసుకునే విధంగా చూడాలన్నారు. దీనివలన యూరియా కొరత అనేది ఏర్పడదని వివరించారు.అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో మందులు అందుబాటులో ఉంచుకోవాలని, మండల ప్రత్యేక అధికారులు



చెరువులను,ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను, ఎరువులు పురుగు మందుల దుకాణాలను ఆకస్మికంగా తనిఖీ చేయాలని లక్ష్యాలకు అనుగుణంగా నిబద్ధతతో పని చేయాలన్నారు.ఎటువంటి విపత్కర పరిస్థితులు ఎదురైన దీటుగా ఎదుర్కొనేందుకు అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి సహాయక చర్యలు ముమ్మరం చేయాలన్నారు.అలాగే పోలీస్, రెవిన్యూ,వ్యవసాయ, సమన్వయంతో ఫర్టిలైజర్ షాపులను తనిఖీ చేసి స్టాక్ వివరాలను అడిగి తెలుసుకుని రైతులకు సమృద్ధిగా ఎరువులు పురుగు మందులు అందే విధంగా చూడాలన్నారు. ప్రకృతి విపత్తుల వలన ప్రజలకు ఎటువంటి ఆస్తి నష్టం ప్రాణం నష్టం జరగకుండా ..ప్రభుత్వం తరఫున అన్ని చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా ప్రత్యేక అధికారి శరత్ అధికారులకు పలు సూచన చేశారు. ప్రభుత్వ ఆదేశాలను తూచా తప్పకుండా పాటించాలని లేని పక్షంలో చర్యలు తీసుకుంటామన్నారు.అంతకుముందు ప్రత్యేక అధికారి శరత్ నర్సాపూర్ రాయలాపూర్ చెరువును పరిశీలించి వరద ఉధృతి పై ఆరా తీశారు. శివంపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించి రోగులకు అందిస్తున్న వైద్య సేవలు గురించి ఆరా తీశారు. వ్యాధుల కాలాన్ని దృష్టిలో పెట్టుకొని అప్రమత్తంగా ఉంటూ నాణ్యమైన వైద్య సేవలు అందించాలన్నారు.ఈ కార్యక్రమంలో ప్రత్యేక అధికారి వెంట నర్సాపూర్ ఆర్డీవో మహిపాల్ రెడ్డి, ఇతర జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాద అంచున ఉన్న పుల్కల్, పోచారం గ్రామ చెరువు కట్టలను

## సందర్శించిన జిల్లా ఎస్పీ

పుల్కల్ మేజర్ న్యూస్.. గత వారం రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల దృశ్య పుల్కల్ మండల పరిధిలోని పోచారం పుల్ కల్ గ్రామాలలో చెరువు కట్టలను జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ఐపిఎస్ చెరువులను ప్రత్యేకంగా సందర్శించి సంబంధిత అధికారులతో మాట్లాడి వర్ధ ప్రవాహం పెరిగి ఆనకట్టలు ప్రమాద స్థాయికి చేరకముందే, ముందస్తు చర్యలు వేగవంతం చేయవలసిందిగా సంబంధిత ఇరిగేషన్ అధికారులకు సూచించడం జరిగింది అలాగే ప్రజలు అత్యవసర సమయంలో డైల్ 100 లేదా జిల్లా పోలీస్ కంట్రోల్ రూమ్ 8712656739 నంబర్ ను సంప్రదించాల్సిందిగా కోరారు

ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల దృష్ట్యా జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, జలాశయాలు చెరువులు, కుంటలను చూడడానికి వెళ్లకూడదని, పొంగిపొర్లుతున్న వాగులు వంకలను దాటడానికి ప్రయత్నించకూడదన్నారు.



జలాశయాలు నిండు కుండలా మారి ప్రమాదాలు జరగడానికి అవకాశం ఉంటుందన్నారు. పురాతన ఇండ్లలో నివాసం ఉండే ప్రజలు సురక్షిత ప్రాంతాలకు చేరుకోవాల్సిందిగా సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ వెంబడి సంగారెడ్డి డి.ఎస్.పి సత్తయ్య గౌడ్, జోగిపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ అనిల్ కుమార్, పుల్కల్ ఎస్సై విశ్వజన్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

# అధికారులు అప్రమత్తంగా ఉండాలి

- తడిసిన విద్యుత్ స్తంభాలు ముట్టరాదు
- వృద్ధులు,పిల్లలు అనవసరంగా బయటకు రాకూడదు
- మాన్సూన్ టీం ఏర్పాటు
- ఫీల్డ్ అసిస్టెంట్లు వార్డులలో పర్యటించాలి
- కంట్రోల్ రూమ్ సైతం ఏర్పాటు
- జేసీబి సహాయంతో మట్టి తొలగింపు : మున్సిపల్ కమిషనర్ ఆశ్రిత్ కుమార్





సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : వరుసగా కురుస్తున్న వర్షాల వల్ల పట్టణ ప్రజలకు ఎలాంటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యగా మున్సిపల్ కమిషనర్ ఆశ్రిత్ కుమార్ శనివారం రోజున పట్టణంలోని 5 వార్డులో పర్యటించారు. నాయకం నగర్ లో వర్షపు నీరు నిలిచిపోయి కాలనీ ప్రజలకు సమస్య తెలెత్తుతుందని కౌన్సిలర్ నుండి సమాచారం రావడంతో వెంటనే అధికారులతో వెళ్లి పరిశీలించడం జరిగింది. వర్షపు నీటిలో నడుస్తూ నీరు నిలిచిపోవడానికి గల కారణాన్ని పరిశీలించారు. వర్షపు నీరు ప్రవహించడానికి మూసుకుపోయిన దారులను వెంటనే జేసిబి సహాయంతో మట్టిని తొలగించారు. డి ఆర్ సి సి వైపున ఉన్నటువంటి కాలువలోకి నీటి ప్రవాహాన్ని అనుసంధానం చేసి నిలిచిపోయిన నీటి ప్రవాహపు సమస్యను తొలగింపజేశారు. వర్షపు నీటికి కొట్టుకు వచ్చిన కవర్ లను,చెత్తను నీటి ప్రవాహానికి అడ్డంకి కాకుండా తొలగించి డి ఆర్ సి సి కి తరలించాలన్నారు.వార్డు ఆఫీసర్లు , ఫీల్డ్ అసిస్టెంట్లు తప్పనిసరిగా వార్డులలో పర్యటించాలని ఆదేశాలను జారీ చేశారు. పట్టణ ప్రజల కొరకై మాన్సూన్ టీం ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. మాన్సూన్ టీం 24 గంటలు ఆన్ డ్యూటీ లో ఉంటారని , కంట్రోల్ రూమ్ సైతం ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు .మున్సిపల్ సంబంధిత సమస్యలు ఉన్నట్లయితే 9505507248 కంట్రోల్ రూమ్ నెంబర్ కి కాల్ చేసి వివరాలు తెలపాలన్నారు.ఎవరు కూడా తడిసిన విద్యుత్ స్తంభాలను ముట్టుకోవద్దని అవసరం లేనిదే వృద్ధులు, చిన్నారులు బయటకు రావద్దని సూచించారు. పట్టణంలో ఎక్కడైనా శిథిలావస్థకు చేరిన గృహాలు ఉన్నట్లయితే వెంటనే వారికి నోటీసులు జారీ చేసి ఇంటి నుండి ఖాళీ చేయించి సురక్షిత ప్రాంతానికి తరలించాలని ఆదేశించారు. అధికారులంతా కూడా అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు అందుబాటులో ఉండాలని ఆదేశించారు. వారితో వినోద్ గౌడ్ , ,ప్రేరణ, పృథ్వీ, ప్రవీణ్ ,స్రవంతి , భారత్వాజ్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు

**: మెదక్ ఎస్పీ, ఇంచార్జ్ పోలీస్ కమీషనర్ శ్రీనివాస్ రావు**



సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : నేడు జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిర్వహించే లైసెన్స్ సర్వేయర్స్ ఎగ్జామ్, మరియు మాజీ విఆర్ఓ వీఆర్ఏలకు గ్రామ పాలన ఆఫీసర్స్ ఎగ్జామ్ కోసం ప్రభుత్వ డిగ్రీ కళాశాల పరీక్షా కేంద్రం వద్ద 163 బి ఎన్ ఎన్ ఎన్ -2023 సెక్షన్ అమలు లో ఉంటుందని మెదక్ ఎస్పీ, ఇంచార్జ్ పోలీస్ కమీషనర్ శ్రీనివాస్ రావు శనివారం రోజున పత్రికా ప్రకటనలో తెలిపారు. ఉదయం 08.00 నుండి సాయంత్రం 6:00 గం: వరకు అమల్లో ఉంటుందన్నారు. పరీక్ష జరుగు సమయంలో సమీపంలో ఉన్న అన్ని జిరాక్స్ సెంటర్స్ మూసి వేయాలన్నారు. పరీక్ష సెంటర్స్ వద్ద నుండి 500 మీటర్ల వరకు ప్రజలు గుమిగూడ వద్దని, పరీక్షలకు కట్టుదిట్టమైన భద్రతా చర్యలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పోలీసు అధికారులు మరియు సిబ్బంది అందరూ అప్రమత్తంగా ఉంటారని పోలీస్ అధికారులు పరిక్ష సమయంలో పెట్రోలింగ్ నిర్వహించడం జరుగుతుందన్నారు, పరిక్ష కేంద్రం వద్ద పటిష్టమైన బందోబస్తు బందోబస్తు ఏర్పాటు చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేయడం జరిగిందన్నారు.

# సిగాచి ఫ్యాక్టరీ దుర్ఘటన పై హై కోర్టులో ఫీల్ దాఖలు

**- పరిశ్రమలో పేలుడు దాటికి 54 మంది కార్మికులు మృతి**

**- పరిహారాన్ని వెంటనే చెల్లించాలని కోర్టులో ఫీల్ దాఖల్ చేశారు**

పటాన్ చేరు మేజర్ న్యూస్ : సంగారెడ్డి జిల్లా పటాన్ చేరు మండల పరిధిలోని సిగాచి పరిశ్రమలో జూన్ 30 న సంభవించిన ఘోర పేలుడులో,ప్రాణాలు కోల్పోయిన, కార్మికుల కుటుంబాలకు, గాయపడిన కార్మికుల కుటుంబాలకు, 8 మంది కార్మికులు గల్లంతైన వారి కుటుంబాలకు, న్యాయం చేయాలి, అంటూ రిటైర్డ్ సైంటిస్ట్ కలపాల బాబురావు తెలంగాణ హైకోర్టులో ప్రజా ప్రయోజన వ్యాజ్యం ఫిల్ దాఖలు చేశారు. పటాన్ చెరువు పాషా మైలారంలోని సిగాచి పరిశ్రమలో పేలుడు సంభవించడంతో కార్మికులు మృత్యువాత పడ్డారు, కాబట్టి వెంటనే వారి కుటుంబాలకు నష్టపరిహారం,పరిహారాన్ని చెల్లించాలి, అంటూ ఆయన తెలిపారు. పరిశ్రమలో 54 మంది కార్మికులు మరణించగా, వీరిలో 8 మంది గల్లంతయిన వారు ఉన్నారు. 28 మంది గాయపడ్డారు, సిగాచి పరిశ్రమ యాజమాన్యాన్ని వెంటనే అరెస్టు చేయాలి అని ఆయన అన్నారు. భవిష్యత్తులో ఇలాంటి ప్రమాదాలు పునర్వృతం కాకుండా పటిష్టమైన భద్రత ప్రమాణాలు, పరిశ్రమలకు అమలు చేయాలని ఫీల్ లో ఆయన కోరారు.

# ఎడతెరిపిలేని వానలతో జాగ్రత్త

**-కరెంటు స్తంభాలు, పాడుబడ్డ ఇండ్ల జోలికి వెళ్లొద్దు**

**-అత్యవసరమైతేనే బయటకు వెళ్లాలి : సిద్దిపేట రూరల్ ఎస్సై రాజేష్**



సిద్ధిపేట రూరల్, మేజర్ న్యూస్:గత వారం రోజులుగా కురుస్తున్న ఎడతెరిపిలేని వర్షాలతో ప్రజలు జాగ్రత్తగా ఉండాలని సిద్దిపేట రూరల్ ఎస్సై రాజేష్ అన్నారు. శనివారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వారం రోజులుగా వానలు కురుస్తున్న నేపథ్యంలో మండలంలోని ఆయా గ్రామాలలో వాగులు, వంకలు, చెరువులు, కుంటలు నీళ్లతో నిండి ఉంటాయని, ఈ సమయంలో ఈత కొట్టడానికి వెళ్లడం గాని, చేపలు పట్టడానికి వెళ్లడం గాని చేయకూడదని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. వర్షం కురుస్తున్న సమయంలో విద్యుత్ స్తంభాలను ముట్టుకోకూడదని, పాడు బడ్డ ఇండ్ల జోలికి వెళ్లకూడదని, అవి కూలి పోయే ప్రమాదం ఉందన్నారు. శిథిలావస్థలో ఉన్న ఇళ్లను వెంటనే ఖాళీ చేయాలని సూచించారు. ఎడతెరిపి లేకుండా వర్షాలు కురుస్తున్నందున ఏదైనా అత్యవసర పరిస్థితి అవసరమైతే వెంటనే పోలీస్ స్టేషన్ కు ఫోన్ చేసి తనని సంప్రదించాలని కోరారు. వర్షాల వల్ల ప్రమాదకరంగా మారే ప్రాంతాల్లో ఎలాంటి విపత్తులు జరగకుండా ప్రజలందరూ జాగ్రత్తగా ఉండి అవసరమైతేనే బయటకి వెళ్లాలని సూచించారు.

# రైతులకు సూచనలు... పొలాల నుండి మురుగునీటిని వీలైనంత తొందరగా తీసివేయాలి

**- ఎరువులను తాత్కాలికంగా వాయిదా వెయ్యాలి - వ్యవసాయ శాఖ అధికారి కే. దేవ్ కుమార్.**

మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి....ప్రస్తుతం గత నాలుగు రోజులుగా కురున్నటువంటి వర్షాలు మరియు ఇంకొక నాలుగు రోజులపాటు వర్షాలు కురిసే అవకాశం వున్నా నేపథ్యంలో కే. దేవ్ కుమార్ జిల్లా వ్యవసాయ శాఖా అధికారి రైతులకు సూచనలు ఇవ్వడం జరిగినది.ఎక్కువ వర్షాలు కురిసిన క్షేత్రాల నుండి పొలాల నుండి మురుగునీటిని వీలైనంత తొందరగా తీసివేయాల్సి ఉంటుంది రాబోవు రోజుల్లో తేలికపాటి నుంచి మోస్తారు వర్షాలు కురిసే నేపథ్యంలో రైతులు పొలాల్లో ఎరువులను మరియు పురుగుమందుల పిచికారిని మరియు పై పాటుగా వేసేటువంటి ఎరువులను తాత్కాలికంగా వాయిదా వేయాల్సిందిగా కోరడం జరుగుతుంది. ముఖ్యంగా భారీ వర్షం ఉన్న ప్రాంతాలలో మురుగునీరు త్వరగా పోయే విధంగా కాలువలను ఏర్పాటు చేసుకోవాలి.వరి పంటలో నీటిముంపు గురి అయిన మడుల నుండి నీటిని వెంటనే తీసి మురుగునీటి పారుదల వ్యవస్థ ఏర్పాటు చేసుకోవాలి వర్షాలు తగ్గిన తర్వాత నాట్లు వేయని రైతులు నాట్లు వేసుకోవడానికి ప్రణాళిక చేసుకోవాలి.ఉరుములు మరియు మెరుపులతో కూడిన వర్షసూచన ఉ



ందనేపద్యంలో రైతులు విద్యుత్ స్తంభాలను గాని విద్యుత్ తీగలను గాని చూసుకొని పొలాల్లో తిరగాలని మోటర్ స్టార్టర్ చేసే సమయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలి అదేవిధంగా చెట్ల కింద నిలబడరాదు మరియు పశువులు మేకలు గొర్రెలను చెట్ల కింద ఉంచరాదు ముఖ్యంగా వర్షాలు ఎక్కువ కురిసిన నేపథ్యంలో పొలాల గట్ల వెంబడి నడిచేటప్పుడు విష సర్పాలు విష కీటకాల నుండి బారిన పడకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలి.

# రైతులకు వాతావరణ ఆధారిత సూచనలు

రామాయంపేట మేజర్ న్యూస్ : ప్రస్తుతం గత నాలుగు రోజులుగా కురు-స్తున్నటువంటి వర్షాలు మరియు ఇంకొక నాలుగు రోజులపాటు వర్షాలు కురిసే అవకాశం ఉన్న నేపద్యంలో వ్యవసాయ శాఖ ద్వారా రైతులకు వివిధ పంటల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలతో పాటుగా వాతావరణ ఆధారిత సూచనలను అందించే క్రమంలో శనివారం శివాయపల్లి, కోమటిపల్లి, రామయంపేట్ గ్రామాలలో వరి ,మొక్కజొన్న, ప్రత్తి పంటలను ఇన్చార్జి సహాయ వ్యవసాయ సంచాలకులు రాజనారాయణ సందర్శించి రైతులకు వివిధ సూచనలు అందజేయడం జరిగింది ఈ సందర్భంగా ఆయన

మాట్లాడుతూ ఎక్కువ వర్షాలు కురిసిన క్షేత్రాల నుండి పొలాల నుండి మురుగునీటిని వీలైనంత తొందరగా తీసివేయాల్సి ఉంటుంది రాబోవు రోజుల్లో తేలికపాటి నుంచి మోస్తారు వర్షాలు కురిసే నేపథ్యంలో రైతులు పొలాల్లో ఎరువులను మరియు పురుగుమందుల పిచికారిని మరియు పై పాటుగా వేసేటువంటి ఎరువులను తాత్కాలికంగా వాయిదా వేయాల్సిందిగా కోరడం జరుగుతుంది. ముఖ్యంగా భారీ వర్షం ఉన్న ప్రాంతాలలో మురుగునీరు త్వరగా పోయే విధంగా కాలువలను ఏర్పాటు చేసుకోవాలి ఉరుములు మరియు మె-రుపులతో కూడిన వర్షసూచన ఉందనేపద్యంలో రైతులు విద్యుత్ స్తంభాలను గాని విద్యుత్ తీగలను గాని చూసుకొని పొలాల్లో తిరగాలని మోటర్ స్టార్టర్ చేసే సమయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలి అదేవిధంగా చెట్ల కింద నిలబడరాదు మరియు పశువులు మేకలు గొర్రెలను చెట్ల కింద ఉంచరాదు ముఖ్యంగా వర్షాలు ఎక్కువ కురిసిన నేపథ్యంలో పొలాల గట్ల వెంబడి నడిచేటప్పుడు విష సర్పాలు విష కీటకాల నుండి బారిన పడకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలి ముఖ్యంగా వివిధ పంటలలో ఈ కింది సూచనలు తప్పకుండా పాటించాల్సి ఉంటుంది ముఖ్యంగా వరి పంటలో నీటిముంపు గురి అయిన మడుల నుండి నీటిని వెంటనే తీసి మురుగునీటి పారుదల వ్యవస్థ ఏర్పాటు చేసుకోవాలి వర్షాలు తగ్గిన తర్వాత నాట్లు వేయని రైతులు నాట్లు వేసుకోవడానికి ప్రణాళిక చేసుకోవాలి ముఖ్యంగా ఈ సమయంలో నారు పోసుకోవడానికి తగినంత సమయం లేనందున నేరుగా వెదజల్లే పద్ధతిలో వరి విత్తనాలను చల్లుకోవాలి కలుపు నివారణ కోసం కలుపు నివారణ చర్యలు చేపట్టాలి పైపాటుగా 19.19.19 లీటర్ నీటికి 5 గ్రాములు లేదా నానో యూరియా లేదా నానో డిఏపి లీడర్ నీటికి రెండు మిల్లీలీటర్ల చొప్పున పైపాటుగా పిచికారి చేసినట్టయితే పత్ర రంధ్రాల ద్వారా పోషకాలు నేరుగా వెళ్లి పంటలకు తక్షణ శక్తిని అందిస్తాయి.



ప్రత్తి పంటలో కురిసిన అధిక వర్షాల వల్ల ప్రత్తి పంటలో వడలు తెగులు ఆశించడానికి అనుకూలంగా ఉండే అవకాశం ఉంటుంది తెగులు సోకిన మొక్కల యొక్క మొదల భాగంలో తడిచే విధంగా మూడు గ్రాముల కాపర్ ఆక్సి క్లోరైడ్ మందు లీటరు నీటికి కలిపి పిచికారి చేసుకోవాలి ఈ ప్రక్రియను వారంలో రెండు సార్లు చేయాల్సి ఉంటుంది వీలైతే మొక్కల మొదల్ల భాగంలో ఈ ద్రావణాన్ని పోసినట్టయితే మరింత మంచి ఫలితాలు ఉంటాయి పంటలు త్వరగా కోలుకోవడానికి మల్టీకే ఐదు నుండి 10 గ్రాములు లీటర్ నీటికి కలిపి లేదా యూరియాను లీటర్ నీటికి 10 గ్రాముల చొప్పున కలిపి పిచికారి చేసుకోవాలి లేదా నానో యూరియాను రెండు మిల్లీలీటర్లు లీటర్ ద్రావణాన్ని కలిపి పిచికారి చేసుకోవాలి. మొక్కజొన్న లో ముఖ్యంగా అధిక వర్షాల ప్రభావం వల్ల నీటి ముంపుకు తట్టుకోవడం కష్టం కాబట్టి వెంటనే మురుగునీటిని తీసే విధంగా తగు చర్యలు పాటించాలి, ప్రభావం వల్ల భాస్వరం లోపం ఏర్పడే అవకాశం ఉంటుంది దీని నివారణకు నానో డీఏపీని రెండు మిల్లీలీటర్లు కలిపి పిచికారి చేసుకున్నట్లయితే బాస్వరం లోపాన్ని నివారించవచ్చు అదేవిధంగా 19.19.19 పోషకాన్ని లీటర్ నీటికి ఐదు గ్రాములు చొప్పున కలిపి పిచికారి చేసుకోవాలి వివిధ కూరగాయ పంటల్లో అధిక వర్షాల ప్రభావం వలన నారు కుళ్ళు తెగులు ఆశించడానికి అనుకూలంగా ఉండే అవకాశం ఉంది దీని నివారణ కోసం కాపర్ ఆక్సి క్లోరైడ్ అనే మందును మూడు గ్రాములు లీటర్ నీటికి కలిపి మొక్కల మొదల్లో పోయడం లేదా పిచికారి చేసుకోవాల్సి ఉంటుంది. ఆరుతడి పంటల్లో వర్షాలు కురవడం ఆగిన తర్వాత అంతర కృషి చేయడం ద్వారా కలుపు నివారణతో పాటుగా అధిక తేమను తొలగించుకునే అవకాశం ఉంది.

# దేశ రక్షణలో యువత ముందుండాలి : ఎస్ఐ బాలరాజు

రామాయంపేట మేజర్ న్యూస్ : దేశ రక్షణలో యువత ముందుండాలని రామాయంపేట ఎస్ఐ బాలరాజు సూచించారు. శనివారం పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కార్గిల్ విజయ్ దివాస్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ రక్షణ కోసం యువకులు, ఆర్మీలో చేరాలని తెలిపారు. దేశ రక్షణ కోసం విరోచితంగా పోరాడి పాకిస్థాన్ కు ముచ్చమటలు పట్టించిన యుద్ధ వీరులను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలన్నారు. పోరాటంలో వీరమరణం పొందిన జవాన్లకు నివాళులు అర్పించాలన్నారు. యువకులు చెడు వ్యసనాలకు దూరంగా ఉ






ండాలని ఆయన సూచించారు. ప్రతి విద్యార్థి కష్టపడి చదివి ఉన్నత స్థాయికి రావాలన్నారు. దేశం కోసం ఎంతోమంది యువకులు సైన్యంలో చేరి దేశ సేవ కోసం పాటుపడుతున్నారని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. కార్యక్రమంలో షానిషా ఫౌండేషన్ చైర్మన్ శివ, కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ యాదగిరి ప్రముఖ ఆర్థోపెడిక్ వైద్యులు భాస్కర్, సత్యం, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# మహిళా డిగ్రీ కళాశాలలో స్పాట్ అడ్మిషన్లు



మునిపల్లి సూర్య మేజర్ న్యూస్ : మణిపాల్ మండలంలోని బుదేరా చౌరస్తాలో గల గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలో ఈ విద్యా సంవత్సరానికి సంబంధించి ఎస్సి కేటగిరీలో మిగిలి ఉన్న సీట్ల కోసం స్పాట్ అడ్మిషన్లు కోసం ఎస్సీ మహిళ విద్యార్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్టు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బోళ్ళ మాధవి తెలిపారు. కళాశాలలో బీకాం , సీఏ జనరల్, ఓనర్స్ ,బిఏ, ట్రాక్షన్, బి బి ఏ కోర్సులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఆసక్తిగల మహిళా అభ్యర్థులు ఈ నెల 31వ తేదీలోగా మెమో , టీసి బోనఫైడ్, ఆధార్ కార్డు, ఆదాయ, కుల ధ్రువ పత్రాలు, పాస్పోర్ట్ సైజ్ ఫోటోలు తీసుకొని నేరుగా కళాశాలలో సంప్రదించవద్దని తెలిపారు. వివరాలకు 8688993022, 9121004525 గల నెంబర్లను సంప్రదించవచ్చని కోరారు.

# వెంకటాపూర్ కె తండాలో నీళ్లే తిప్పలు



రామాయంపేట మేజర్ న్యూస్ :నిజాంపేట మండల పరిధిలోని వెంకటాపూర్ కె తండాలో నీళ్ల కోసం తిప్పలు పడుతున్నారు. తండాకు నీళ్లు సరఫరా చేసే మోటార్ కు తాళం వేసి నాలుగు రోజులు అవుతుండడంతో తండావాసులు బిందెలతో నీళ్లు మోసుకెళ్తున్నారు. గ్రామానికి వచ్చే బోరు నీరు కుల్లులుగా రావడం వల్ల మోటార్ కు తాళం వేశామన్నారు. గ్రామంలో తాగునీటి సరఫరా చేయాలని తండావాసులు కోరుతున్నారు.

# విద్యుత్ పట్ల నిర్లక్ష్యం వహించవద్దు : ఏఈ



రామాయంపేట మేజర్ న్యూస్ : నిజాంపేట మండల కేంద్రంలో గల గాంధీ రోడ్డు గల్లీకి సంబంధించి ట్రాన్స్ఫార్మర్ కాలిపోవడంతో వర్షం కూడా లెక్కచేయకుండా కరెంట్ అధికారులు విధులు నిర్వహించి మరో ట్రాన్స్ఫార్మర్ ని బిగించారు.మండలంలో విద్యుత్ సమస్యలు తలెత్తకుండా చూసుకుంటున్నామని విద్యుత్ ఏఈ గణేష్, అన్నారు.ఈ వర్షాకాలం ప్రజలు విద్యుత్ వినియోగం పట్ల జాగ్రత్తలు వహించాలన్నారు.

# భక్తితోనే ముక్తికి మార్గం



జహీరాబాద్, మేజర్ న్యూస్ :శ్రీ రాచణ్ణ స్వామి వారి దేవస్థానం కోహిర్ మండల పరిధిలోని బడంపేట గ్రామంలో శ్రీ రాచణ్ణ స్వామి శ్రావణ మాసం విశిష్టత గురించి శ్రీ మణికంఠ శివాచార్య మహా స్వామి ఆత్మ లింగం గురించి శ్రీ శ్రీ శ్రీ 1008 డాక్టర్ చంద్రశేఖర శివాచార్య మహా స్వామి వారు ధర్మ సందేహాలు నివృత్తి చేసి భక్తితో శివ స్తోత్రాలు పారాయణ చేయడం ద్వారా దేవాలయం మార్మోగింది.

# పాదయాత్ర నుంచి ప్రగతియాత్ర వరకూ

**- చదువు లేకపోయినా పేదరికం అడ్డుకాలేదు - స్వయంకృషితో ఎదిగిన ఓ మారుమూల యువకుడి జీవన యాత్ర జయరాం యాదవ్**

కొండాపూర్ మేజర్ న్యూస్ సంగారెడ్డి జిల్లా, కొండాపూర్ మండలం:కోనాపూర్ గ్రామం – జిల్లాకు చివరి అంచున ఉన్న మారుమూల ప్రాంతం. అలాంటి గ్రామంలో పుట్టి, పేదరికంలో పెరిగిన జయరామ్ యాదవ్ చిన్నతనంలోనే కష్టాలను ఎదుర్కొంటూ జీవిత ప్రయాణం మొదలుపెట్టారు. పది సంవత్సరాల వయసులోనే ఇంటిని వదిలి హైదరాబాదులో హోటళ్లలో పని చేస్తూ, రోడ్డుపై ఛాయ్ అమ్మిన రోజులు ఆయన జీవితంలో మరిచిపోలేని గుర్తులు.

**చెప్పులు లేకుండా తిరిగిన కాలం నుంచి... ఆటో నడిపిన రోజుల వరకు...**

జయరామ్ యాదవ్ జీవితం కష్టాల బాట. అయితే 2009లో ఆంధ్ర ప్రాంత రియల్ ఎస్టేట్ వ్యాపారుల దగ్గర డ్రైవర్‌గా పని చేస్తూ, వ్యాపారంపై అవగాహన పెంపొందించుకున్నారు. తండ్రి అనారోగ్యంతో 2010లో మృతి చెందినప్పుడు సరైన వైద్యం అందించలేకపోయిన కలతే ఆయనను బలంగా మారేలా చేసింది.

2012లో తన పయనాన్ని రియల్ ఎస్టేట్ వ్యాపారంతో ప్రారంభించి, అడుగడుగునా కష్టపడుతూ ఎదిగారు. ఈరోజు కోనాపూర్‌లోనే ఓ ఫంక్షన్ హాల్ నిర్మించి, వివిధ రియల్ ఎస్టేట్ ప్రాజెక్టులు చేపట్టారు. చదువు రాకపోయినా సమర్థత, పట్టుదలతో వ్యాపారవేత్తగా ఎదిగిన జయరామ్ యాదవ్, ప్రస్తుతం గొల్లపల్లి సొసైటీ డైరెక్టర్‌గా సేవలందిస్తున్నారు.

**సామాజిక సేవల్లోనూ ముందుంటున్న జయరామ్**

దేవాలయాల అభివృద్ధి, పేదవారికి ఆర్థిక సాయం, అనారోగ్యంతో బాధపడుతున్న వారికి సహాయం చేస్తూ నిరంతరం ప్రజల మద్దతుతో ముందుకెళుతున్నారు. రాజకీయంగా బీఆర్ఎస్ పార్టీలో కొనసాగుతున్న ఆయన, కొండాపూర్ మండలంలో ప్రజలకు మరింత సేవ చేసే అవకాశం రావాలని స్థానికులు ఆశిస్తున్నారు.



**ప్రతి యువకుడికి ప్రేరణగా నిలిచే జీవితం**

చదువు లేకపోయినా... వనరులు లేకపోయినా... పట్టుదలతో, దృఢనిశ్చయంతో ఎంతటి ఉన్నతస్థానానికైనా చేరవచ్చని నిరూపించిన వ్యక్తి జయరామ్ యాదవ్. మారుమూల గ్రామం నుంచి పైకి వచ్చి, ప్రజల మనసులు గెలుచుకుంటూ రామ్‌గా పేరు తెచ్చుకున్న ఈ యువకుడు, నేటి యువతకు నిజమైన రోల్ మోడల్.

# యూరియా కోసం అధైర్య పడరాదు : మండల వ్యవసాయ అధికారి మల్లేశం

మిరుదొడ్డి, మేజర్ న్యూస్: మండల కేంద్రంలోని పిఎసిఎస్ కి 20 ఏం టి ఎస్ మరియు డీసీఎంఎస్ కి 20 ఏం టి ఎస్ ల యూరియా రావడం జరిగిందని మండల వ్యవసాయ అధికారి మల్లేశం శనివారం రోజున రైతులతో మాట్లాడుతూ అన్నారు.యూరియాని మండల వ్యవసాయ అధికారి ఆధ్వర్యంలో రైతులకు ఇబ్బంది లేకుండా పంచడం జరిగింది. రైతులకు సరిపడా యూరియా అందుబాటులో ఉందన్నారు. ఎవరూ అధైర్య పడరాదని సూచించారు. రైతులకు సరిపడా యూరియాను రోజువారీగా తెప్పించడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో ఏ ఈ ఓ లు అఖిల్, ప్రశాంత్, రేఖ పాల్గొనడం జరిగింది.



# రైతులకు పలు సూచనలు మండల వ్యవసాయ అధికారి సత్యన్వేష్

అక్బర్ పేట/ భూంపల్లి, మేజర్ న్యూస్ : జిల్లా వ్యాప్తంగా విస్తారంగా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో మండల వ్యవసాయ అధికారి సత్యన్వేష్ శనివారం రోజున రైతులకు పలు సూచనలు చేశారు.వరి మరియు ఆరుతడి పంటలు అయినటువంటి పత్తి మొక్కజొన్న కంది వేరే ఇతర పంటలలో ప్రస్తుతం పై పాటుగా వేసుకునే నత్రజని కానీ డిఏపి కానీ ఇతర ఎరువులను నిలుపుదల చేసి వర్షాలు తగ్గిన తర్వాత వేసుకోవాలని అన్నారు.వరి మరియు ఆరుతడి పంటలలో భారీ వర్షాల వల్ల నీరు నిల్వ ఉన్న పంట పొలాల్లో తక్షణమే మురుగునీటి కాలువలు ఏర్పాటు చేసుకొని పూర్తిగా నీటిని తీసివేయాలన్నారు. వర్షం తగ్గిన తర్వాత ముంపుకు గురైన పంట త్వరగా కోలుకోవడానికి 19.19.19 లేదా 13. 0.45 ఒక ఎకరానికి ఒక కేజీ 200 లీటర్ల నీటికి కలుపుకొని వారం రోజుల వ్యవధిలో రెండుసార్లు పిచికారి చేయాలన్నారు. కంది పంటలో ఎండు తెగులు ఆశించే అవకాశం ఉంటుంది కాబట్టి రెండు గ్రాముల మెటల్ ఆక్సిల్ మందును లీటరు నీటికి కలుపుకొని నేల బాగా తడిచేటట్లు పిచికారి చేయాలన్నారు.పత్తి పంటలో నేల ద్వారా వ్యాప్తి చెందే తెగులను నివారించుటకు మూడు గ్రాముల కాపర్ ఆక్సి క్లోరైడ్ లీటర్ నీటికి కలుపుకొని నేల బాగా తడిచేలా వారం వ్యవధిలో రెండుసార్లు పిచికారి చేయాలని తెలిపారు.



# రాయికోడ్ ఎక్స్ రోడ్ నుండి కుస్నూర్ రాఘవపూర్ రోడ్డు మూసివేత ప్రజలు సహకరించాలి ఎస్సై చైతన్య కిరణ్



రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్ మండలంలోని కుస్నూర్ గ్రామంలో ఉన్న వాగు కొన్నిరోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు పొంగిపొర్లుతున్నందున వలన శనివారం నాడు వాగును సందర్శించి రాయికోడ్ చౌరస్తా నుండి రాఘవపూర్ కు వెళ్లే రోడ్డును మూసివేస్తున్నట్టు ఎస్సై చైతన్య కిరణ్ తెలిపారు. దింతో రాకపోకలు నిలిచిపోనున్నాయి, వాహనదారులు ప్రత్యామ్నాయ వేరే మార్గాల ద్వారా వెళ్లాలని సూచించారు, వరద ఉధృతి పూర్తిగా తగ్గిన తర్వాత మళ్ళీ రాకపోకలు ప్రారంభం అవుతాయని అలాగే ఎవ్వరు కూడా వాగులను దాటడానికి ప్రయత్నించొద్దని,పశువులను వాగులు వద్దకు మేపడనికి తీసుకెళ్లొద్దు,పాడుబడిన ఇళ్లలో ఎవ్వరు ఉండొద్దు అని,విద్యుత్ స్తంభాలను ముట్టుకోవద్దని, ఎవరికైనా ఏమైనా ఇబ్బందులు తలెత్తితే రాయికోడ్ పోలీస్ స్టేషన్ నెంబర్-8712661852,గాని 100 కు గాని కాల్ చేసి తెలపాలని గ్రామప్రజలకు ఎస్సై చైతన్య కిరణ్ సూచించారు.

## వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి : మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు రవీందర్ కళ్యాణ్

వట్టిపల్లి,సూర్య మేజర్ న్యూస్ మండలంలో కురుస్తున్న అకాల వర్షాల కారణంగా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వట్టిపల్లి మండల ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు రవీందర్ కళ్యాణ్ సూచించారు మరో రెండు రోజుల పాటు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు చెబుతున్నారు అందువలన అవసరమైతే తప్ప బయటకి రాకూడదని తెలిపారు పాటుపడ్డ ఇండ్లలో ఉండొద్దని మరియు అంగన్వాడి కేంద్రాలు ప్రభుత్వ పాఠశాలలు పంటి భద్రతమైన చోట ఉండాలని వారు కోరారు అవసరమైతే తప్ప బయటకు రాకూడదని సూచించారు.



## ఉపాధి హామీ నర్సరీలో ఈతమొక్కల పెంపకం





కొండాపూర్ మేజర్ న్యూస్ : కొండాపూర్ మండల ఎంపీడీవో సత్తయ్య. మల్లేపల్లి గ్రామ నర్సరీని సందర్శించారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, ఎం పీ ఓ శ్రీనివాస్ .ఏ పీ ఓ వీరప్పలతో కలిసి ఉపాధి హామీ పనుల్లో భాగంగా నర్సరీలో పెంచిన వివిధ రకాల మొక్కలను పరిశీలించారు. ముఖ్యంగా ఈతమొక్కల పెంపకాన్ని ఎంపీడీవో ప్రశంసిస్తూ, పంచాయతీ కార్యదర్శిని ప్రత్యేకంగా అభినందించారు.అనంతరం గ్రామం లోని ఖాళీ స్థలాల్లో మొక్కలు నాటారు ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నరు.

## పాశికంటి మల్లేశం సేవలు మరువలేనివి

**- పేటలో పాశికంటి మల్లేశం సంస్మరణ సభ.**

**- పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షులు మునిపల్లి విశ్వనాథం.**



సదాశివపేట సూర్య మేజర్ న్యూస్ : సదాశివపేట పట్టణ పద్మశాలి సేవ సంఘం ఆధ్వర్యంలో పాశికంటి మల్లేశం సంస్మరణ సభ నిర్వహించడం జరిగింది. సదాశివపేట పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షులు విశ్వనాథం సభ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మునిపల్లి విశ్వనాథం మాట్లాడుతూ పాశికంటి మల్లేశం పద్మశాలి సంఘానికి అనేక సేవలు అందించారు. ఆయన ఆధ్వర్యంలో భవన నిర్మాణం కూడా జరిగింది. పద్మశాలిలు అన్ని రంగాలలో ముందుండాలని పోరాడే వ్యక్తి అన్నారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి అధ్యక్షులు గుండు సత్యనారాయణ, రాష్ట్ర యువజన అధ్యక్షులు గండమల్లి రాజు, మునిపల్లి రామకృష్ణ, హరికృష్ణ, చిలవరి వెంకటేశం, సుప్పాల శ్రీనివాస్, నాగుల విజయ్ కుమార్, బిట్ల ప్రేమ్, ఫణి కృష్ణ, సంజు కుమార్ పద్మశాలి సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు

## చెర్లగోపులారంలో రైన్ డే సెలబ్రేషన్స్

**- పిల్లల్లో వాతావరణ అవగాహన పెంచే వినూత్న కార్యక్రమం**




కొండాపూర్ మేజర్ న్యూస్ : కొండాపూర్ మండల పరిధిలోని చెర్లగోపులారం ప్రాథమిక పాఠశాల అంగన్వాడీ కేంద్రంలో రైన్ డే సందర్భంగా ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. అంగన్వాడీ పిల్లలతో కలిసి పాఠశాల ఉపాధ్యాయుడు లక్ష్మణ్, అంగన్వాడీ టీచర్ అనసూయ ఆధ్వర్యంలో వర్షంలో గొడుగులు పట్టించి వాతావరణ మార్పులపై అవగాహన కల్పించారు. వర్షాల కాలంలో తీసుకోవలసిన జాగ్రత్తలు, వాతావరణం మార్పులను గుర్తించే విధానాలపై పిల్లలకు సులభంగా అర్థమయ్యేలా సూచనలు ఇచ్చారు. చిన్నారులు రంగురంగుల గొడుగులతో పాల్గొని కార్యక్రమాన్ని మరింత ప్రత్యేకంగా మార్చారు. ఈ సెలబ్రేషన్ ద్వారా విద్యార్థుల్లో ప్రకృతి పట్ల అవగాహన పెంపొందించేందుకు, రక్షణ చర్యల పట్ల స్పష్టత కలిగించేందుకు ఉపాధ్యాయులు తీసుకున్న ఈ ప్రయత్నం అభినందనీయం.

# ఉచిత సైకిళ్లు పంపిణీ

## : కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్



సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : జిల్లా పరిధిలోని హుస్నాబాద్ పట్టణంలోని మార్కెట్ యార్డులో శనివారం రోజున ఏర్పటుచేసిన కార్యక్రమంలో హుస్నాబాద్, అక్కన్నపేట, కోహెడ మండలాల్లోని ప్రభుత్వ పాఠశాలలలో 10 తరగతిచదువుతున్న విద్యార్థులకు 456 సైకిలను కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సూచన మేరకు కరీంనగర్ లోక్ సభా నియోజకవర్గ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు ఉచితంగా సైకిల్ల పంపిణీ కార్యక్రమం చేపట్టానని అన్నారు. ఇప్పటివరకు సిరిసిల్ల, కరీంనగర్ హుజురాబాద్ లో సైకిల్ పంపిణీ చేశానని హుస్నాబాద్ లో పంపిని చేయడం నాలుగో కార్యక్రమం అని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులందరికీ ఉచితంగా సైకిళ్లను అందించడం లక్ష్యంగా పెట్టుకున్నానని ప్రధానమంత్రి సూచన మేరకు దాతల సహకారంతో ఈ కార్యక్రమం చేపట్టినట్టు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులు పాఠశాలకు రావడానికి ఇబ్బంది కలగకుండా సైకిల్లను అందిస్తున్నామని తెలిపారు. విద్యార్థులకు వారి జీవితంలో మొదటి ఆస్తి అని అన్నారు. ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తగా నడపాలని విద్యార్థులకు సూచించారు. నర్సరీ నుండి ఆరవ తరగతి చదివే విద్యార్థుల కోసం మోడీ కిట్ పేరుతో నోట్ బుక్స్, పెన్స్, పెన్సిల్, లంచ్ బాక్స్, వాటర్ బాటిల్స్ తో కూడిన కిట్ ను అందించే కార్యక్రమం చేపట్టబోతున్నామని తెలిపారు. ప్రైవేట్ బడులకు మించి ప్రభుత్వ బడులలో క్వాలిఫైడ్ టీచర్లు ఉన్నారని ప్రభుత్వ బడులలో పిల్లలను చేర్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ హైమావతి,జిల్లా అదనపు కలెక్టర్ గరిమ అగర్వాల్,జిల్లా విద్యాశాఖాధికారి శ్రీనివాస్ రెడ్డి ,హుస్నాబాద్ ఆర్ డి ఓ రామ్మూర్తి తో పాటు ఉపాధ్యాయులు, తల్లి దండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.








# పటాన్చెరు విద్యార్థులకు శుభవార్త

- టాటా సంస్థ ఆధ్వర్యంలో పటాన్చెరు ఐటిఐ లో నూతన కోర్సులు
- అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్లుగా ప్రభుత్వ ఐటిఐలు
- ప్రముఖ పరిశ్రమలలో ఉద్యోగ అవకాశాలు క్యాంపస్ ప్లేస్మెంట్ : పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

రామచంద్రాపురం మేజర్ న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణ సంస్థలను టాటా సంస్థ సహకారంతో అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్లుగా తీర్చిదిద్దుతుందని.. ఆధునిక పారిశ్రామిక రంగానికి అనుగుణంగా నూతన కోర్సులు ప్రారంభించడంతోపాటు ప్రాంగణ నియామకాల ద్వారా ప్రముఖ పరిశ్రమలలో ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. రామచంద్రపురం డివిజన్ పరిధిలోని పటాన్చెరు ఐటిఐ ప్రాంగణంలో నూతన కోర్సులకు సంబంధించిన బ్రోచర్ ను శనివారం ఉదయం ఎమ్మెల్యే జిఎంఆర్ ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా ఐటిఐ ఆవరణలో టాటా సంస్థ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేస్తున్న అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ ను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఐటిఐ తో పాటు ఏటీసీ లో విద్యార్థులకు అందిస్తున్న కోర్సులను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆసియాలోనే అతి పెద్ద పరిశ్రమిక వాడగా పేరుందిన పటాన్చెరు నియోజకవర్గంలో వివిధ రంగాలకు చెందిన పరిశ్రమలు ఉన్నాయని తెలిపారు. ఆయా పరిశ్రమలలో స్థానిక యువతకు ఉపాధి కల్పించడంలో ఐటిఐ తో పాటు ఏటీసీ సెంటర్లు శిక్షణ కేంద్రాలకు ఉపయోగపడతాయని తెలిపారు. పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా ఐటిఐ, ఏటీసీ సెంటర్లలో శిక్షణ అందించడం ద్వారా వారిని నిపుణులైన ఉద్యోగులుగా తీర్చిదిద్దడం సాధ్యమవుతుందని తెలిపారు.

టాటా సంస్థ తమ సామాజిక బాధ్యతలో భాగంగా 42 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో 10 వేల అడుగుల విస్తీర్ణంలో ఆధునిక యంత్ర సామాగ్రితో శిక్షణ కేంద్రాన్ని నిర్మించడం జరిగిందని తెలిపారు. రాబోయే ఐదు సంవత్సరాల పాటు టాటా సంస్థ నిర్వహణ బాధ్యతలు చూసుకుంటుందని తెలిపారు.

ప్రధానంగా ప్రస్తుత మార్కెట్లో డిమాండ్ ఉన్న ఆరు కోర్సులను విద్యార్థులకు అందుబాటులోకి తీసుకుని వచ్చారని తెలిపారు. ఎలక్ట్రికల్ వెహికల్ (ఈవి) రిపేరింగ్, అడ్వాన్స్ సిఎంసి మిషన్, ఇండస్ట్రియల్ మ్యానుఫ్యాక్చరింగ్ అండ్ రోబోటిక్, ఆర్టిసియన్ యూజ్డ్ అడ్వాన్స్ టూల్స్ కోర్స్, బేసిక్ డిజైన్ అండ్ వర్చువల్ వెరిఫైయర్ కోర్స్, వడ్డువేరు ఉత్పత్తుల రంగంలో ఉండే వివిధ ఎలక్ట్రానిక్ పరికరాలు మరమ్మతులు అంశాల్లో కోర్సులు ప్రవేశపెట్టారని తెలిపారు. పదవ తరగతి పాసైన ప్రతి విద్యార్థి ఈ కోర్సులు చేయడానికి అర్హులని తెలిపారు. ప్రతి సంవత్సరం పైన పేర్కొన 6 కోర్సుల్లో 240 మంది విద్యార్థులు చదువుకోవచ్చని తెలిపారు.

ఐటిఐ తో పాటు ఇప్పటికే పటాన్చెరు పటంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల భవనంలో ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల తరగతుల సైతం ప్రారంభమయ్యాయని తెలిపారు.

నియోజకవర్గంలోని విద్యార్థులు ఈ సువర్ణ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని బంగారు భవితకు బాటలు వేసుకోవాలని విజ్ఞప్తి చేశారు..

ఇక నుండి ప్రతి సంవత్సరం టెన్త్, ఇంటర్, డిగ్రీ, పీజీ, ఇంజనీరింగ్ విద్యార్థులకు ఉద్యోగ అవకాశాల కోసం జాబ్ మేళా నిర్వహించనున్నట్లు తెలిపారు..

ఐటిఐ ప్రాంగణంలో పలు సమస్యలు తన దృష్టికి వచ్చాయని.. అతి త్వరలో ప్రతి సమస్యను పరిష్కరించి రాష్ట్రంలోని ఆదర్శ ఐటిఐగా తీర్చిదిద్దుతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ ప్రభాకర్, రామచంద్రపురం కార్పోరేటర్ పుష్ప నగేష్, మాజీ ఎంపీపీ యాదగిరి యాదవ్,. మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, దశరథ్ రెడ్డి, టీజీఐఐసి జోనల్ మేనేజర్ రతన్ రాథోడ్, కళాశాల ప్రిన్సిపల్ శ్రీనివాసరావు, వైస్ ప్రిన్సిపాల్ వీర మల్లేష్, పరమేష్ యాదవ్, ప్రమోద్ గౌడ్, ఐలేష్, తదితరులు పాల్గొన్నారు.





## రామాలయానికి సంగీత వాయిద్యాలు బహుకరణ




జిన్నారం మేజర్ న్యూస్:జిన్నారం మండల కేంద్రంలోని కోదండ రామాలయానికి గ్రామానికి చెందిన దాతలు ముందుకు వచ్చి భజన సంగీత వాయిద్యాలను విరాళంగా అందజేశారు. శ్రావణ మాసాన్ని పురస్కరించుకొని నెలరోజులపాటు ఆలయంలో జరిగే భజన కార్యక్రమాలకు 35,000 వేల రూపాయల విలువగల హార్మోని, తబలా, తాళాల సంగీత పరికరాలను జిన్నారం గ్రామీణ వికాస్ బ్యాంక్ మేనేజర్ రాజు, సారా బాబూ లాల్, ఇంద్రసేనారెడ్డి, భోజిరెడ్డి, నీలం నర్సింలు విరాళంగా అందజేశారు. భజన కార్యక్రమాలకు సంగీత పరికరాలను అందించిన దాతలకు ఆలయ కమిటీ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు.

## అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు

- మనోరాబాద్ మండలంలో రేషన్ కార్డులు పంపిణీ చేసిన కలెక్టర్

: జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



తూప్రాన్ మేజర్ న్యూస్ : మెదక్ జిల్లా మనోరాబాద్ మండలంలో సంబంధిత రెవెన్యూ అధికారులు ప్రజాప్రతినిధులతో కలిసి కలెక్టర్ లబ్ధిదారులకు రేషన్ కార్డులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ..మండలాల వారీగా రేషన్ కార్డుల పంపిణీ ప్రక్రియ కొనసాగుతోందని అన్నారు.రేషన్ కార్డులు కలిగి ఉన్న వారందరికి సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని అన్నారు. దీంతో రేషన్ కార్డులకు విపరీతమైన డిమాండ్ ఏర్పడిందని తెలిపారు. ఫలితంగా కొత్త రేషన్ కార్డులు, కుటుంబ సభ్యుల పేర్ల నమోదు కోసం పెద్ద ఎత్తున దరఖాస్తులు వచ్చాయని, వాటిని క్షుణ్ణంగా పరిశీలిస్తూ అర్హులకు రేషన్ కార్డులు మంజూరు చేస్తున్నామని అన్నారు. ఇది నిరంతర ప్రక్రియ అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో తూప్రాన్ ఆర్డీవో జై చంద్రారెడ్డి, జిల్లా సివిల్ సప్లై అధికారి నిత్యానంద్, ప్రజా ప్రతినిధులు పిఏసిఎస్ చైర్మన్ మెట్టు బాలకృష్ణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.